ChimataMusic.com

# ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లే తుళ్ళు..

**చిత్రం: స్వర్ణ కమలం (1988)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: సిరివెన్నెల**

**సంగీతం: ఇళయరాజా**

---

**పల్లవి:**

అతడు: ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లే తుళ్ళు..

ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..

నల్ల మబ్బు చల్లనీ చల్లని చిరు జల్లు..

నల్ల మబ్బు చల్లనీ చల్లని చిరు జల్లు..

పల్లవించనీ నేలకు పచ్చని పరవళ్ళు!!

ఆమె: ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లే తుళ్ళు..

ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..

వెల్లువొచ్చి సాగనీ తొలకరి అల్లర్లు..

వెల్లువొచ్చి సాగనీ తొలకరి అల్లర్లు..

ఎల్లలన్నవే ఎరగని వేగంతో వెళ్ళు!!

అతడు: ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లే తుళ్ళు..

**ఆమె:** ఝుల్లు ఝుల్లు ఝుల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు!!

## చరణం 1:

**అతడు:** లయకే నిలయమై నీ పాదం సాగాలి.. ఆహ హహ హాహహా..

మలయానిల గతిలో సుమబాలగ తూగాలి.. ఆహాహా.. ఆహాహా..

**ఆమె:** వలలో ఒదుగునా విహరించే చిరుగాలి??

సెలయేటికి నటనం నేర్పించే గురువేడి??

**అతడు:** తిరిగే కాలానికీ.. **ఆమె:** ఆ ఆ అ, ఆ ఆ అ.. ఆ ఆ అ, ఆ ఆ అ..

తిరిగే కాలానికి తీరొకటుంది.. **ఆమె:** అది నీ పాదానికి దొరకను అంది!!

**అతడు:** నటరాజస్వామి జటాజూటిలోకి చేరకుంటె.. విరుచుకుపడు సురగంగకు విలువేముంది??

విలువేముందీ??

**ఆమె:** ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లే తుళ్ళు..

**అతడు:** ఝుల్లు ఝుల్లు ఝుల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు!!

## చరణం 2:

**ఆమె:** దూకే అలలకు ఏ తాళం వేస్తారు?? ఆహ హహ హాహహా..

కమ్మని కలల పాట ఏ రాగం అంటారు?? ఆహాహా.. ఆహాహా..

**అతడు:** అలలకు అందునా ఆశించిన ఆకాశం??

కలలా కరగడమా జీవితాన పరమార్థం?

**ఆమె:** వద్దని ఆపలేరూ.. **అతడు:** ఆ ఆ అ, ఆ ఆ అ.. ఆ ఆ అ, ఆ ఆ అ..

**ఆమె:** వద్దని ఆపలేరు ఉరికే ఊహని.. **అతడు:** హద్దులు దాటరాదు ఆశల వాహిని!!

**ఆమె:** **అదుపెరుగని ఆటలాడు వసంతాలు వలదంటే.. విరి వనముల పరిమళముల విలువేముంది??**

**విలువేముందీ??**

**అతడు:** **ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లే తుళ్ళు..**

**ఆమె:** **ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు..**

**అతడు:** **నల్ల మబ్బు చల్లనీ చల్లని చిరు జల్లు..**

**ఆమె:** **వెల్లువొచ్చి సాగనీ తొలకరి అల్లర్లు..**

**అతడు:** **పల్లవించనీ నేలకు పచ్చని పరవళ్ళు!!**

**ఆమె:** **ఘల్లు ఘల్లు ఘల్లు మంటు మెరుపల్లే తుళ్ళు..**

**అతడు:** **ఝల్లు ఝల్లు ఝల్లున ఉప్పొంగు నింగి ఒళ్ళు!!**